ఈనాడు 7/5/2017



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్

# సాంకేతికతతో నేరాల నియంత్రణ

**విజయవాడ సిటీ, న్యూస్‌టుడే:** నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రత కల్పించడంలో సాంకేతికత ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ అన్నారు. విజయవాడ లబ్బీపేటలోని ఫార్చ్యూన్ మురళీ పార్కులో 'ఆకర్షణీయ నగరాలు అవకాశాలు-సవాళ్లు' అనే అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆకర్షణీయ పోలీసింగ్ అనే అంశంపై సీపీ మాట్లాడుతూ .సాంకేతిక పరికరాల నుంచి లభించే సమాచారం వల్ల నేరస్థులను గుర్తించడం, కేసుల పరిష్కారం, మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. విజయవాడ నగరంలో సమాచార విశ్లేషణ ఆధారంగా కీలక ప్రాంతాల్లో భద్రత వాహనాలను నిలిపి ఉంచడం వల్ల ఒక నెలలోనే సగటు మరణాల సంఖ్యను తగ్గించామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా తమ సమస్యలను తెలియజేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, అమరావతి శాఖ ఉపాధ్యక్షుడు, ఎస్‌ట్రానిక్స్ ఎండీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి 7/5/2017



సదస్సులో మాట్లాడుతున్న సిపి గౌతమ్ సవాంగ్

### నేరాల నిరోధంలో..

# స్మార్ట్ సాంకేతికత పాత్ర కీలకం

## ★ జాతీయ సదస్సులో సిపి గౌతమ్ సవాంగ్

విజయవాడ (ఎడ్యుకేషన్), మే 6: నేరాల నిరోధంలో, నగరాల్లో పౌరులకు భద్రత కల్పించడంలో స్మార్ట్ సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుందని నగర పోలీస్ కమీషనర్ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 'స్మార్ట్ నగరాలు - అవకాశాలు - సవాళ్లు' అనే అంశంపై జరుగుతున్న జాతీయ సదస్సు రెండోరోజు శనివారం ఆయన అతిథిగా మాట్లాడారు. స్మార్ట్ సాంకేతికత, పరికరాల నుండి లభించే సమాచారం విధానాల పరంగా, కేసుల పరిష్కారంలోను మెరుగైన నిర్ణయాలను తీసుకునేందుకు ఉపయోగపడతాయని సవాంగ్ చెప్పారు. పోలీసింగ్‌ను స్మార్ట్‌గా మార్చడంలో స్మార్ట్ సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఒక్క విజయవాడ నగరంలో సమాచార విశ్లేషణ ఆధారంగా కీలక ప్రాంతాల్లో రోడ్డు భద్రతా వాహనాలను నిలిపి ఉంచడంతో ఒక నెలలో సగటు మరణాల సంఖ్యను తగ్గించగలిగామని తెలిపారు. పోలీసులకు, పౌరులకు మధ్య ఆరోగ్యకరమైన సమాచార, భావ ప్రసారం పెంచేందుకు, పౌరులు ఎలాంటి భయాలు లేకుండా తమ సమస్యలను, అభిప్రాయాలను పంచుకొనేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

తమ హక్కులను అర్థం చేసుకుని వాటి రక్షణకు పోలీసులను సంప్రదించడం మరింతగా మెరుగుపడాలని సవాంగ్ సూచించారు.

...భాకర మేడసాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7/5/2017



సెమినార్‌లో పాల్గొన్న యువత (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న సిపి)

# నేరాల నిరోధంలో సాంకేతికతకు కీలకపాత్ర

## - స్మార్ట్ సిటీపై సదస్సులో సిపి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

నేర నిరోధంలో, నగరాలలో పౌరులకు భద్రత కల్పించడంలో స్మార్ట్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని విజయవాడ నగర పోలీసు కమిషనర్ దామోదర్ గౌతమ్ సవాంగ్ చెప్పారు. స్మార్ట్ నగరాలు అవకాశాలు సవాళ్లు అనే అంశంపై ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సులో రెండో రోజు శనివారం స్మార్ట్ నగరాలకు, స్మార్ట్ పోలీసింగ్ అనే అంశంపై మాట్లాడారు. స్మార్ట్ సాంకేతికత, పరికరాల నుండి లభించే సమాచారం విధానాల పరంగానూ, కేసుల పరిష్కారంలోనూ మెరుగైన నిర్ణయాలను తీసుకునేందుకు ఉపయోగపడతాయని వివరించారు. పోలీసులను స్మార్ట్ పోలీసులుగా మార్చడంలో స్మార్ట్ సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. ఒక్క విజయవాడ నగరంలో సమాచార విశ్లేషణ ఆధారంగా కీలకప్రాంతాలలో రోడ్డు భద్రతా వాహనాలను నిలిపి ఉంచడం ద్వారా ఒక నెలలో సగటు మరణాల సంఖ్యను సగానికి తగ్గించగలిగామని చెప్పారు. పోలీసులకు పౌరులకు మధ్య ఆరోగ్యకరమైన సమాచార, భావ ప్రసారం పెంచేందుకు పౌరులు ఎలాంటి భయాలు లేకుండా తమ సమస్యలను అభిప్రాయాలను పంచుకునేందుకు స్మార్ట్ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తమ హక్కులను అర్థం చేసుకుని వాటి రక్షణకు పోలీసులను సంప్రదించడం మరింతగా మెరుగుపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి శ్రీధర్, ఐటీఏఏపీ అమరావతి శాఖ ఉపాధ్యక్షులు ఎఫ్‌ట్రానిక్స్ ఎండీ రామకృష్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర 7/5/2017

# నేర నిరోధంలో స్మార్ట్ సాంకేతికతల కీలకపాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నేర నిరోధంలో, నగరాలలో పౌరులకు భద్రత కల్పించడంలో స్మార్ట్ సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుందని విజయవాడ నగర పోలీసు కమిషనర్ దామోదర్ గౌతమ్ సవాంగ్ చెప్పారు. స్మార్ట్ నగరాలు-అవకాశాలు సవాళ్ళు అనే అంశంపై ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో హోటల్ ఫార్చ్యూన్ మురళీలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో రెండవరోజు శనివారం ఉదయం స్మార్ట్ నగరాలు సాంకేతికత అనే అంశంపై ఆయన మాట్లాడారు. స్మార్ట్ సాంకేతికత, పరికరాల నుంచి లభించే సమాచారం విధానాల పరంగానూ, కేసుల పరిష్కారంలోనూ మెరుగైన నిర్ణయాలను తీసుకునేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. పోలీసులకు, పౌరులకు మధ్య ఆరోగ్యకరమైన సమాచార, భావ ప్రసారం పెంచేందుకు, పౌరులు ఎలాంటి భయాలు లేకుండా తమ సమస్యలను, అభిప్రాయాలను ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏఏపీ) కార్యదర్శి శ్రీధర్, అమరావతి శాఖ ఉపాధ్యక్షులు, ఎఫ్‌ట్రానిక్స్ ఎండీ రామకృష్ణ తదితరులు సదస్సును సమన్వయం చేశారు. సాయంత్రం నిర్వహించిన రెండవ సదస్సులో స్మార్ట్ నగరాల అభివృద్ధికి ఆధార భూతమైన సాంకేతిక వేదికల గురించి, వాటిమీద జరుగుతున్న పరిశోధనలు, భవిష్యత్తు అవకాశం గురించి ఇంటెల్ సంస్థకు చెందిన ప్రేమ్‌చంద్రరావు వివరించారు. మూడవ సదస్సులో స్మార్ట్ నగరాలలో అత్యవసర సేవలను నిర్మించడానికి బలమైన రాజకీయ సంకల్పం, వ్యవస్థాగత మద్దతు కావాలని ఈఎంఆర్ఐ (108) మొదటి సీఈవో వెంకట్ చంగపల్లి వివరించారు.



సీపీ గౌతమ్ సవాంగ్

ఇస్రో పూర్వ అసోసియేట్ డైరెక్టర్ వి.శేషగిరిరావు స్మార్ట్ సాంకేతికతల సాయంతో సుస్థిరమైన, ఆధారపడదగిన పౌరవ్యవస్థల నిర్మాణం, నిర్వహణ గురించి వివరించారు. స్మార్ట్ విధానాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఎదురయ్యే సవాళ్లను ఐటీ విద్యార్థులు అవగాహన చేసుకోవాలని ఆయన వివరించారు. నాలుగవ సదస్సులో పిన్నమనేని సిద్దార్థ వైద్యకళాశాల డాక్టర్ చెదలవాడ నాగేశ్వరరావు, డాక్టర్ ఈశ్వర్‌లు వైద్యరంగంలో స్మార్ట్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకుంటే వైద్య ఆరోగ్య సేవల రంగంలో అద్భుతమైన విజయాలను సాధించవచ్చన్నారు. అయిదవ సదస్సులో స్మార్ట్ భవనాలు, పర్యావరణహిత జీవన విధానాలను ఎఫ్‌ట్రానిక్స్ ఉపాధ్యక్షులు కె.బాలకృష్ణ వివరించారు.